# సెంటర్ సెన్సేషన్

# పెద్దలకు మాత్రమే

## చిరంజీవులు

గుళ్ళపల్లి సంపత్ కుమార్

'మందాకిని లాడ్జ్' ముందాగింది టాక్సీ.

అందులోంచి దిగాడు సలీమ్. పొడుగ్గా, అందంగా కొద్దిగా పెరిగిన గడ్డంతో ఆకర్షణీయంగా ఉన్నాడు.

పర్స్‌లోంచి యాభై రూపాయల నోటుతీసి టాక్సీ డ్రైవర్‌కేసి విసిరి చిల్లరకోసం చూడకుండా సరాసరి లాడ్జ్ రిసెప్షన్ దగ్గరికెళ్ళాడు. కాసేపు రిసెప్షనిస్ట్‌తో ఏదో మాట్లాడి అతనికిచ్చిన రూం కీస్ తీసుకొని మెట్లెక్కి రూం నంబర్ 202 కెళ్ళాడు.

రూంలో తనతోపాటు తీసుకొచ్చిన బ్రీఫ్‌కేసు ఓపెన్‌చేసి అందులో నుండి ముక్కలు ముక్కలుగా ఉన్న టెలిస్కోప్ గన్ విడిభాగాలుతీసి ఫిట్ చేశాడు.

ఇప్పుడతని చేతిలో తయారైంది అత్యంత ఆధునికమైన టెలిస్కోప్ గన్ విత్ సైలెన్సర్. ఓసారి తివితీరా చూసి లోడ్‌చేసి రూంలో ఉన్న డబుల్ కాట్ బెడ్ పరుపు క్రింద పెట్టాడు.

వెనక డోర్ ఓపెన్ చేసుకొని బాల్కనీలోకి వచ్చి నిల్చున్నాడు. అతని దృష్టంతా లాడ్జ్‌కి ఆనుకొని కట్టబడిన బంగళా పైనేవుంది. ఈమధ్యే మాడ్రన్ స్టైల్‌లో కట్టబడింది ఆ బంగళా. ముందు పోర్టికో ఇరువైపులా పూలమొక్కలు చూడడానికి అందంగా ఆకర్షణీయంగా ఉంది.

సలీమ్ చెవుల్లో వచ్చేముందు బాస్ చెప్పిన మాటలు రిపీట్ అయ్యాయి. "మిస్టర్ సలీమ్, పరాంకుశం చాలా తెలివైనవాడు. వాన్ని తక్కువ అంచనా వేయకూడదు. అంతేకాదు వాడొట్టి పిసినిగొట్టు. కనీసం గేటుముందు గూర్కానైనా పెట్టుకోడు. ఈమధ్యే వాడి పెళ్ళాం చనిపోతే ఎవతినో పదుచుదాన్ని తెచ్చి ఇంట్లో పెట్టుకున్నాడట. వాన్ని చంపడం చాలా పకడ్బందీగా జరగాలి. క్రర విరక్కుండా పాముచావాలి అండర్‌స్టాండ్?"

తనముందే బాస్ ఉన్నట్లు ఫీలయ్యాడు. కర్తవ్యం గుర్తొచ్చింది. సలీమ్ ఆలోచిస్తున్నాడు. పరాంకుశంను దూరం నుంచి టెలిస్కోప్ గన్‌తో కాల్చి చంపొచ్చు. కానీ మళ్ళీ పోలీసులు ఈ కేసులో ఇన్వాల్వ్ కావడం ఇష్టం లేదు. ఇలా ఆలోచిస్తుండగానే, పోర్టికోలో ఉన్న కారు నెమ్మదిగా బయలుదేరింది. ముందు సీట్లో డ్రైవ్ చేస్తూ కన్పించాడు పరాంకుశం. దాదాపు నలభై, నలభై ఐదు మధ్య ఉంటుందేమో అతని వయస్సు. కానీ, నవయువకుడిలా కన్పిస్తాడు. కారు గేటుదాటి బయటకెళ్ళిపోయింది.

* * *

సలీమ్ బాస్ బాంబేలో ఉంటాడు. పెద్ద నైట్ క్లబ్‌కి ఓనర్. అందులో అన్ని రకాల లావాదేవీలు జరుగుతుంటాయి. పోలీసులకి తెలిసినా తెలీనట్లే ఉంటారు. అతన్ని ఎదుర్కోవడమంటే కత్తిమీద సాములాంటిదని వాళ్ళకి తెలుసు.

కానీ, ఉన్నట్టుండీ బాస్ నైట్‌క్లబ్‌కి ఎదురుగానే మరో క్రొత్త నైట్‌క్లబ్ తెరవడానికి పరాంకుశం అనే హైదరాబాదీ అనుమతి సంపాదించాడని తెలియగానే బాస్ నిప్పులు త్రొక్కిన కోతిలా తయారయ్యాడు. పరాంకుశాన్ని బెదిరించాడు. కానీ పరాంకుశం ఏమంత తక్కువవాడు కాదు. హైదరాబాద్ నుండి గూండాల్ని తీసుకెళ్ళి మరీ పని జరిపిస్తున్నాడు. ఇంకో వారం రోజుల్లో పరాంకుశం నైట్‌క్లబ్ ఓపెనింగ్ జరగబోతుంది.

బాస్ పరాంకుశాన్ని చంపడానికే నిశ్చయించుకున్నాడు. అందుకే తన దగ్గరే నమ్మకంగా పనిచేసే కిల్లర్ సలీమ్‌ని పరాంకుశంను లేపేయమని హైదరాబాద్ పంపాడు.

* * *

రాత్రి సుమారు పదిన్నర ప్రాంతంలో బాల్కనీ లోంచి బంగళా

## ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు

ఆవరణలోకి గెంతాడు సలీమ్. పిల్లిలా అడుగేసుకుంటూ బంగళా వెనక భాగంలో కెళ్ళాడు. వెనక డోర్ కొద్దిగా తెరుచుకొని ఉంది. సన్నగా బెడ్‌లైట్ కాంతి బయటకొస్తుంది. తలుపు సందులోంచి చూశాడు. ఎవ్వరూ కనిపించలేదు. ధైర్యంగా ప్రక్కనే ఉన్న కిటికీ దగ్గరికెళ్ళాడు. కిటికీ క్రింది భాగంలో ఎయిర్ కూలర్ అమర్చబడివుంది. సన్నని ధ్వనితో అది పనిచేస్తుంది. అంటే...? ఎవరో ఉన్నట్లు అంచనా వేశాడు. కిటికీ చువ్వలు పట్టుకొని పైకిలేచి గదిలోకి తొంగి చూశాడు అంతే...!!!

అప్రయత్నంగా అతనిలోని నరాలన్నీ బిగుసుకున్నాయి. బెడ్‌మీద పరాంకుశం రెండవ భార్య. శరీరం మీద ఒక్క నూలుపోగు లేకుండా నగ్నంగా... పుట్టినప్పుడు ఎలా ఉందో అలావుంది. సలీమ్ కళ్ళముందు ఎప్పుడో చూసిన అజంతా, ఎల్లోరా శిల్ప సుందర కళా ఖండాలు కదలాడాయి. కిటికీ చువ్వల్ని వదలి మెల్లిగా అడుగులేస్తూ వెనక డోర్ దగ్గరకొచ్చి త్రోశాడు. నిశ్శబ్దంగా తెరుచుకుంది డోర్.

పిల్లిలా అడుగులేస్తూ బెడ్ రూంవైపు నడిచాడు. బెడ్ రూం డోర్ కూడా దగ్గరగావేసి ఉంది. మెల్లగా నెట్టాడు. ఎదురుగుండా బెడ్‌మీద తమకంతో తపించిపోతూ... కోరికలతో వేడెక్కి పెనంమీద కాలుతున్న వేపముక్కలా కళ్ళు మూసుకొని వెల్లకిలా పడుకొని చేతుల్ని ఎక్కడెక్కడో స్పర్శించుకుంటోంది. ఆమె బాధేంటో ఒక్క క్షణంలో సలీమ్‌కి అర్థమైంది. అతని నరాలన్నీ జివ్వున లాగాయ్. ఒక్కసారిగా ఆకలిగొన్న పులిలా జింకమీదకు గెంతినట్లు ఆమె మీద పడ్డాడు.

ఆమెకి జరిగిందేమిటో అర్థమయ్యే లోపునే కుడిచేత్తో గట్టిగా నోరు మూసాడు అరవకుండా ఉండడానికి. ఆమె చెవి దగ్గర నోరుపెట్టి —

"భయపడకు. నేను దొంగని కాదు. పక్కలాడ్జ్‌లో దిగాను. సాయంత్రం బంగళా వెనక నిన్ను చూశాను. నీ భర్త కార్లో వెళ్ళడం చూసి ఇంట్లో నువ్వు ఒక్కత్తివే ఉంటావని వచ్చాను. నీ భర్త ముసలివాడిలా ఉన్నాడు. నిన్ను చూస్తే పిటపిటలాడ్తూ వున్నావ్... అందుకే అంచనా వేశాను ఈ టైంలో నువ్వీ పోజులో ఉంటావని. ధైర్యంచేసి వచ్చాను" గొంతు తగ్గిచ్చి గుసగుసగా అన్నాడు.


నోటిమీద చెయ్యితీయమన్నట్లు గింజుకుంది. తీశాడు.

"ఎంత ధైర్యం నీకు?" అదురుతున్న పెదాలతో అంది.


"నేనంతే... నామనసులో ఏదైనా పడితే దాన్ని సాధించే వరకు ప్రాణం పోయినా భయపడను" అతని కంఠం స్థిరంగా వుంది.

"నీ ధైర్యానికి మెచ్చుకుంటున్నా..! నీ ఇష్టమున్నట్లు చేసుకో...'' అప్పటికే ఆమె శరీరం కాలిన పెనమై మాటలు ముద్దముద్దగా మత్తుమత్తుగా వస్తున్నాయి.

అతడు వివస్త్రగామారి ఆమె ప్రక్కనే వొరిగాడు. అతని చేతులు ఆమె ఎత్తుపల్లాలమీద కోడెత్రాచులా ప్రాకుతుంది. ఆమె కళ్ళు మూసుకొని తన్మయత్వంతో కేరింతలు కొడుతోంది. కాసేపు అలా ఆమె శరీరాన్ని తడిమి తడిమి అసంకల్పిత నాదుల్ని మీటి ఆమెలో రసస్పందనని తారాస్థాయికి పెంచాడు. అతని చేతులు పర్వతారోహణంచేసి దేనికోసమో వెదుకుతున్నట్లు లయబద్ధంగా కదులుతున్నాయి.



అప్పుడు మొదలయ్యింది సృష్టి తాలూకు నిరంతర పోరాటం, చెప్పలేని ఆరాటం. జీవం జనించి ఇన్ని కోట్ల సంవత్సరాలైనా ఇంకా తీరని ఉబలాటం. ఆ రెండు



శరీరాల మధ్య ఘర్షణ. తరువాత వేడి నిట్టూర్పులతో ఆ గది వేడెక్కింది.

''ఇక నేను వెళ్తాను'' అతడులేచి బట్టలేసుకుంటూ అన్నాడు.

''మళ్ళీ రేపు వస్తావా?'' ఆమె అడిగింది ఆశగా!

''రేపు ఈవినింగ్ ట్రెయిన్ కు బాంబే వెళ్తున్నా''

''నీతో నేనూ వస్తా...'' చాచి చెంపమీద కొట్టినట్లు అదిరిపడ్డాడు సలీమ్.

''నాతోనా..? ఎందుకు..??''

నా జీవితంలో ఇంతవరకూ ఇంత తృప్తి చెందలేదు. అందుకే ఈ తృప్తిని శాశ్వతం చేసుకోవాలని నీతో ఎక్కడికైనా వస్తా!'' ఆమె కంఠంలో అభ్యర్థనా భావం.

''సరే నువ్వు నాతో రావచ్చు... కానీ... నీ భర్త సంగతి?''

''ఛీ... వాడు భర్తేమిటి? ముసలి పీనుగ దద్దమ్మ'' తిట్టింది.

''ఒకవేళ తరువాత మనల్ని పట్టుకుంటే ముందు నన్ను చంపేస్తాడు...''

''అలా ఏమీ చెయ్యడు''

''ఒకవేళ చేస్తే..?''

''వాణ్ని చంపేయ్...'' ఆమె కళ్ళలో పరాంకుశం మీద కసి.

''అమ్మో... నేనా...??'' భయపడ్డట్లు నటించాడు

''ఏం... భయమా?''

''ఛ... నాకు భయమేంటి?''

''మరి...''

''సరే నేనో ఉపాయం చెప్తుతాను. జాగ్రత్తగా విను. రేపు ప్రొద్దున నీకో చిన్నసైజు బాంబు తెచ్చిస్తా. నువ్వు దాన్ని నీ భర్తకార్లో పెట్టు. సాయంత్రం ట్రెయిన్ కి మనం బేఫికర్ గా బాంబే పరార్ గ నేమంటావ్'' ఆమె కళ్ళల్లోకి చూస్తూ ప్లాన్ వివరించాడు.

''ఏమంటాను... నీకోసం ఓకే అంటాను.'' అంటూ అతన్ని మళ్ళీ బెడ్ మీదికి లాక్కొంది.

*　*　*

ఫస్ట్ క్లాస్ ఏ.సి కూపేలో ఉన్నారు. అంతకుముందే వాళ్ళ శరీరాలు నలిగి అలిసిపోయి ఉన్నాయి. అర్ధ నగ్నంగా ఒకర్నొకరు పట్టుకొని పడుకున్నారు. ప్రక్కనే ఉన్న ఎయిర్ బాగ్ పాకెట్ లోంచి సిద్ధంగా ఉంచుకున్న సన్నని ప్లాస్టిక్ వైర్ తీశాడు. ఆమె మెడచుట్టూ చుట్టాడు. అతడేం చేస్తున్నాడో అర్థమయ్యే లోపునే వైర్ బిగిస్తూ—

''మైడియర్ పూర్ బేబి! నేను హైదరాబాద్ వచ్చింది మీ ఆయన పరాంకుశంను చంపడానికి. కానీ, నా అదృష్టం కొద్దీ నువ్వు దొరికావ్. నీచేతే కార్లో బాంబ్ పెట్టించి నీ భర్తకు అనుమానం రాకుండా లేపేశా! ఇక నీలాంటి కామపిశాచిని నాతో తీస్కెళితే రేపటి రోజున ఇంకెవడ్నో మరిగి నన్ను హత్యచేసినా చేస్తావ్. అందుకే నిన్ను నమ్మలేక, నిన్ను వదిలి వెళ్ళలేక ఈ రహస్యం ఎక్కడా తెలియకుండా... ఆహ్హా... హ్హా..హ్హా...'' నవ్వుతూనే వైర్ ని గట్టిగా బిగించాడు. ఆమె ఎంతగించుకున్నా అతడి రాక్షస బలం ముందు ఓడిపోయి మృత్యువు ఒడిలోకి చేరింది. ఐదు నిముషాల్లో ఆమె శరీరం చలన రహితమైంది. శవాన్ని డోర్ దగ్గరికి లాక్కెళ్ళి ''సారీ డియర్ నా పని సులువుచేసి నాకు సుఖాన్నందించినా నిన్ను చంపకుండా ఉండలేకపోయాను...'' మనసులో అనుకొని స్పీడ్ గా వెళ్తున్న ట్రయిన్ లోంచి బయటకు నెట్టేశాడు. అతని పెదాల మీద విషపునవ్వొకటి మెరిసి మాయమయ్యింది.

**వచ్చేవారం మరో**

**సెంటర్ సెన్సేషన్ ★**

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు